
తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ | జనగాం | ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
సోమవారం
24 నవంబర్ 2025
పేజీలు : 08



# రోడ్డు పనులు గాలికి..

- పట్టించుకోని కాంట్రాక్టర్, అధికార యంత్రాంగం
- ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని వెళుతున్న ప్రయాణికులు




**పర్వతగిరి, నవంబర్ 23 ( జనం సాక్షి ) :** వరంగల్ జిల్లా పర్వతగిరి మండలంలోని సోమారం చౌటపల్లి గ్రామాల మధ్య డబుల్ బెడ్ రూమ్ ల సమీపంలో నిర్మాణంలో వున్న కల్వర్ట్ పూర్తి కాక సగంలో ఆపేశారు. తుఫాన్ కారణంగా కల్వర్ట్ పై వేసిన కంకర కొట్టుకుపోయి మోరీలు తెలుతున్నాయి. ఈ రోడ్డు గుండా వివిధ గ్రామాల నుండి మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి మధ్య రోజు వందల కొద్దీ వాహనాలు రాకపోకలు జరుగుతాయి. ప్రమాదకరంగా మారింది. సంవత్సరకాలం గడిచిన కల్వర్ట్ పూర్తి కాక ప్రమాదకరంగా మారిన ఈ రోడ్డుపై కొందరు వాహనదారులు ప్రమాదానికి గురయ్యారు. కల్వర్ట్ పనులు త్వరితగిన పూర్తిచేసి తారు రోడ్డు నిర్మాణం చేసి ప్రమాదాలు జరుగకుండా చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు, మండల ప్రజలు కోరుచున్నారు.

### పాత రోడ్డు ఉన్నప్పుడే నయం

రహదారి బాగు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారు. పాదచారులు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు అనేక కష్టాలు ఎదుర్కొంటున్నారు. అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఈ మార్గంలో రాకపోకలు సాగిస్తున్నామని వాహన చోదకులు వాపోతున్నారు. అస్తవ్యస్తంగా ఉన్న ఈ రాళ్లు, కంకర తేలిన రోడ్డుపై మండల కేంద్రానికి జిల్లా కేంద్రానికి ఎలా వెళ్లాలి అని ఆవేదన వ్యక్తం చేశారు. రహదారి గుండా అనేక గ్రామాలకు చెందిన ప్రజలు, పాదచారులు, వాహనదారులు రాకపోకలు అనునిత్యం చేస్తుంటారు. రహదారి మరమ్మతు చేపట్టాలని పలుమార్లు అధికారులకు విన్నవించినా పట్టించుకోలేదని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. నిర్మాణ పనులు దగ్గరుండి పర్యవేక్షించాల్సిన సంబంధిత యంత్రాంగం కూడా చోద్యం చూస్తుండటం పట్ల తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. నాణ్యత అంశంపై అధికారులను ప్రశ్నిస్తే గుత్తేదారులకే వత్తాసు పలుకుతున్నారని సామాజిక కార్యకర్తలు ఆరోపిస్తున్నారు.

### నిర్లక్ష్యం వహిస్తున్న కాంట్రాక్టర్ పై వేటు వేయాలి

పాత బ్రిడ్జిని తొలగించి కొత్తగా నిర్మించాల్సిన బ్రిడ్జికి మోరీలు వేసి నాణ్యతలేని నిర్మాణంతో పనులు మొదలుపెట్టి 8 నెలలు గడిచినప్పటికీ రోడ్డుపై కంకర బోసి వదిలేసిన కాంట్రాక్టర్ ని బ్లాక్ లిస్టులో పెట్టి మరొకచోట కాంట్రాక్ట్ పద్ధతులు అప్పగించకుండా నిలిపివేయాలని మండల ప్రజలు అధికారులను కోరుతున్నారు.



# కొత్త డిసిసి అధ్యక్షునికి ఎమ్మెల్యే సన్మానం

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** డిసిసి అధ్యక్షునిగా నూతనంగా ఎన్నికైన బట్టు కర్ణాకర్ ను ఆదివారం ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శాలువా కప్పి సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణ, ఓర్పుతో పార్టీ కోసం కష్టపడిన వారికి కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తుందని చెప్పారు. యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షునిగా పనిచేస్తున్న కర్ణాకర్ డిసిసి పదవి రావడం హర్షనీయమని, ఈ పదవితో మరింత బాధ్యత పెరిగిందని, పార్టీని మరింత బాధ్యతతో ముందుకు తీసుకెళ్లాలని ఎమ్మెల్యే కోరారు. ఎమ్మెల్యేతో పాటు టిపిసిసి అధికార ప్రతినిధి గాజర్ల అశోక్, అభిమానులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు కర్ణాకర్ కు అభినందనలు తెలిపారు.



# గంగపుత్ర సంఘ భవన నిర్మాణానికి భూమి పూజ

- ఎమ్మెల్యే మహేశ్వర్ రెడ్డి

**నిర్మల్ బ్యూరో, నవంబర్23 (జనంసాక్షి) :** మామడ మండల కేంద్రంలో గంగపుత్ర సంఘ భవన కళ్యాణ మండప (షెడ్) నిర్మాణానికి బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి భూమిపూజ చేసారు. కళ్యాణ మండపం పూర్తి నిర్మాణానికి అదనపు నిధులు త్వరలో మంజూరు చేసి పూర్తి అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ మేరకు సంఘ సభ్యులు ఎమ్మెల్యేకి శాలువా తో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు బాపు రెడ్డి,ముత్యం రెడ్డి , జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, నవీన్, గోవర్ధన్ రెడ్డి, రమణ, సూరి, భాస్కర్, వెంకటేశ్వర్ రావ్, శ్రీను, మల్లయ్య, రాజు, ఆశన్న, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

- రాష్ట్ర ఐటీ పరిశ్రమలు శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు



**కాటారం, నవంబర్ 23 (జనం సాక్షి) :** ఆదివారం కాటారం మండల కేంద్రంలోని బిఎల్ఎన్ గార్డెన్స్ లో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఈ సందర్భంగా మంథని నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన మహిళ స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలను ఆయన పంపిణీ చేస్తున్నామని తెలిపారు.దేశ ఉక్కు మహిళగా పేరు తెచ్చుకున్న శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరా మహిళ శక్తి చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని అన్నారు. ఈకార్యక్రమం ద్వారా మహిళల గౌరవం కాపాడే విధంగా నాణ్యమైన చీరలు అందిస్తున్నామన్నారు. ఆడబిడ్డలకు చీర సారె ఇచ్చి గౌరవించుకోవడం తెలంగాణ సాంప్రదాయమని కాబట్టి ప్రభుత్వం మహిళలకు ఇందిరా మహిళా శక్తి ద్వారా చీరలు అందిస్తుందని అన్నారు.మహిళలు వృద్ధిలోకి రావాలనే లక్ష్యంతో ప్రభుత్వం మహిళల కోసం అనేక సంక్షేమ పథకాలు తీసుకువచ్చిందన మహిళలు సంతోషంగా ఉంటే వారి కుటుంబం తద్వారా రాష్ట్రం కూడా సంతోషంగా ఉంటుందని తెలిపారు. మహిళల వృద్ధికి తోడ్పాటు అందించేందుకు మహిళ శక్తి కార్యక్రమం ద్వారా వడ్డీ లేని రుణాలు, పెట్రోల్ బంకులు, బస్సులు, మహిళా సమాఖ్య సభ్యులకు ఇందిరమ్మ ఇళ్లు, పాడి పరిశ్రమలు, మహిళా శక్తి క్యాంటీ లు, వృత్తి నైపుణ్య శిక్షణా కేంద్రాలు ఏర్పాటు ద్వారా వ్యాపారంలో మెలకువలు చేస్తున్నామని అన్నారు. మహిళ చేతిలో రూపాయి ఉంటే పొదుపు పెరుగుతుందని ఇతరులకు అప్పులు ఇచ్చే స్థాయిలో మహిళలు ఆర్థికంగా ఎదగాలని ముఖ్య మంత్రి ఏ రేవంత్ రెడ్డి లక్ష్యమని అన్నారు. ఇందిరా మహిళ శక్తి చీరలు జిల్లా కలెక్టర్ నేతృత్వంలో మహిళ సమాఖ్యలు ద్వారా ప్రతి మహిళకు చేరుతాయని తెలిపారు.మైలాన్ అనే సంస్థ ద్వారా సి ఎస్ ఆర్ నిధుల నుండి ఈ ఐదు మండలాల మహిళలకు కుట్టు మిషన్లు శిక్షణ కార్యక్రమం చేపట్ట బోతున్నామని, ఇప్పటికే మహదేవ్ పూర్ మండల కేంద్రంలో ఉచిత కుట్టు శిక్షణ కార్యక్రమం ప్రారంభించడం జరిగింది అన్నారు.ప్రభుత్వం ఆర్థికంగా బలోపేతంగా లేకున్నా ఇచ్చిన మాట ప్రకారం ఒకదాని తర్వాత ఒకటి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఎల్లప్పుడూ ఆశీర్వదించాలని మంత్రి కోరారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మహిళా శక్తి కార్యక్రమం ద్వారా మహిళలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని అన్నారు. జిల్లాలో మహిళా శక్తి క్యాంటీన్లు, మహిళ శక్తి బస్సులు, మహిళా సమాఖ్యలలోని సభ్యులైన మహిళలకు కుట్టు మిషన్లు అందించడం జరిగిందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు యూనిఫామ్ లు సైతం మహిళలే కుట్టి అందిస్తున్నారని అన్నారు. భూపాలపల్లి, కాటారం మిగతా 2లో..

# సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు

బెల్లంపల్లి, నవంబర్ 23, (జనంసాక్షి) : సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లు ఖరారు అయ్యాయి. కాగా బీసీ రిజర్వేషన్ల కోసం ఏర్పాటు చేసిన రిజర్వేషన్లు హైకోర్టు తీర్పు వల్ల నిలిచిపోవడంతో తిరిగి రిజర్వేషన్లు ఖరారు చేశారు. కాగా బెల్లంపల్లి మండలంలో బీసీలకు ఒకటో రెండో స్థానాలు దక్కగా నెన్నెల మండలంలో కనీసం ఒక్క స్థానం కూడా బీసీలకు కేటాయించక పోవడంతో నెన్నెల మండలంలో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతుంది. కాగా బెల్లంపల్లి మండలం ఆకెనపల్లి, చంద్రవెల్లి, కన్నాల, జీవీలో ఎస్సి జనరల్, అంకుశం, సోమగూడెం ఎస్సి మహిళ, పెర్కపల్లి ఎస్టీ జనరల్, చాకెపల్లి ఎస్టీ మహిళ, గురిజాల బీసీ జనరల్ కాగా, పాత బెల్లంపల్లి బీసీ మహిళకు రిజర్వ్ అయింది. బట్వానపల్లి, బుచ్చయ్య పల్లి, బుదా కలాన్, లంబాడితండా జనరల్ రిజర్వ్ కాగా, బుదాఖుర్ద్, దుగ్నేపల్లి, లింగాపూర్, మాల గురిజాల జనరల్ మహిళకు రిజర్వ్ అయింది.

**నెన్నెల మండలంలో బీసీ లేరా.. అవకాశం ఇవ్వారా...**

నెన్నెల మండలంలో ఒక్క సీటు కూడా బీసీలకు కేటాయించలేదు. మారిన రిజర్వేషన్ల ప్రకారం బీసీలకు కొన్ని సీట్లు పెరుగుతాయని ఆశించిన వారికి ఒక్క బీసీ సీటు రాక నిరాశ చెందారు. ఆవడం, నందులపల్లి, గొల్లపల్లి ఎస్సి మహిళ కాగా, చిన్న వెంకటాపూర్, చిత్తాపూర్, కుశ్నపల్లి ఎస్సి జనరల్. జంగాల్ పేట ఎస్టీ మహిళ కాగా, కోణంపేట, మన్నెగూడెం ఎస్టీ జనరల్ ఖరారు అయింది. గుండ్ల సోమారం, జోగాపూర్, మెట్ పల్లి, కొత్తూరు, మైలారం జనరల్ మహిళ కాగా, గంగారాం, ఘనపూర్, జెండా వెంకటాపూర్, నర్సాయి పేట, నెన్నెల జనరల్ గా నిర్ణయించారు. కాగా నెన్నెల మండలంలో ఒక్క బీసీకి కూడా సీటు కేటాయించక పోవడం విడ్డూరం కాగా, యాభై రిజర్వేషన్లలో బీసీ వాటా ఏమైందని మండల వాసులు కోరుతున్నారు. ఇప్పుడు కనీసం కోర్టుకు వెళ్లే గడువు లేకుండా చేసి బీసీలకు అన్యాయం చేస్తున్నారని బీసీలు మండి పడుతున్నారు.

## మహిళల ఆర్థికాభివృద్దే ప్రభుత్వ లక్ష్యం

డివిజన్లలోని అన్ని మండలాలకు ఒకటి చొప్పున మహిళా శక్తి పెట్రోల్ బంకులు ఏర్పాటుకు స్థల సేకరణ జరుగుతుందని తెలిపారు. మహిళలు ప్రభుత్వం అందిస్తున్న అవకాశాలను అందిపుచ్చుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందాలని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్పి సంకీర్త్, ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ ఐతా ప్రకాష్ రెడ్డి,అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి,కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాజబాబు, రాష్ట్ర ఉపాధి హామీ పథకం సభ్యులు రమేష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల సమ్మయ్య, సింగిల్ విండో చైర్మన్ మొండెయ్య పాల్గొన్నారు.

## జిల్లా కాంగ్రెస్ నూతన అధ్యక్షులు డా.నరేష్ జాదవ్ కు ఘన సన్మానం



నేరడిగొండ నవంబర్21(జనంసాక్షి):అదిలాబాద్ జిల్లా కాంగ్రెస్ కమిటీ కొత్త అధ్యక్షుడిగా డా.నరేష్ జాదవ్ నియమితులైన సందర్భంగా ఆదివారం రోజున మండలంలోని టోల్‌ప్లాజా వద్ద జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు కలిసి ఘన స్వాగతం పలికి సన్మానం చేశారు. జిల్లాలో పార్టీ బలోపేతం,గ్రామ స్థాయి కార్యకర్తలకు చైతన్యం తీసుకురావడంలో డా. జాదవ్ నాయకత్వం కీలకంగా ఉంటుందని స్థానిక కాంగ్రెస్ నేతలు విశ్వాసం వ్యక్తం చేశారు.కార్యక్రమం మొత్తం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. సన్మాన కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు మండల అధ్యక్షులు యువకార్యకర్తలు వివిధ గ్రామాల నుండి వచ్చిన కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కాళీమాత విగ్రహ ప్రతిష్టాపన

**ప్రతిష్టాపించిన అస్సాం కామాఖ్య ఆలయ అఘోరి**



మంచిర్యాల ప్రతినిధి, నవంబర్ 23 (జనంసాక్షి) : మంచిర్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో నూతనంగా నిర్మించిన శ్రీ కాళీమాత అష్ట కాలభైరవ గణపతి దేవాలయాన్ని ప్రారంభించారు. ఆదివారం నాడు అస్సాం కామాఖ్య ఆలయ అఘోరి పూజారులు బాలస్వామి, రఘు స్వామీలు బ్రహ్మ ముహూర్తంలో ప్రత్యేక పూజలు నిర్వహించి శ్రీ కాళీమాత అష్ట కాలభైరవ గణపతి విగ్రహ ప్రతిష్టాపన చేశారు. అనంతరం హోమం నిర్వహించారు. విగ్రహాల అభిషేకాల అనంతరం భక్తులకు దర్శనం కల్పించారు. ఆలయ నిర్వాహకులు నల్ల శంకర్, పెట్టెం తిరుపతి, పరకాల విజయ తో పాటు ఆర్టిఓ శ్రీనివాస్, మాజీ కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, భక్తులు పాల్గొన్నారు. నల్ల కోటమ్మ లక్ష్మయ్య ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.

## మహిళల సాధికారత కాంగ్రెస్‌తోనే సాధ్యం



బెల్లంపల్లి, నవంబర్ 23, (జనంసాక్షి) : మహిళల సాధికారత కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ అన్నారు. ఆదివారం ఆయన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి నియోజకవర్గం నెన్నెల మండల కేంద్రంలో స్వయం సహాయక సంఘాల మహిళలకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక మహిళల ఆర్థికాభివృద్ధి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశ పెట్టిందని అన్నారు. ప్రతి అభివృద్ధి పథకంలో మహిళలను భాగస్వామ్యం చేసుకొని ముందుకు వెళుతుందని అన్నారు. గరిబి హటావో నినాదమే ఇందిరమ్మ నినాదం అని, అదే నినాదం కాంగ్రెస్ పార్టీ పనితీరు అన్నారు. అందరు మహిళలు ఇందిరమ్మను ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానాలకు ఎదగాలని కోరారు. కాగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో ఐకేపీ అధికారుల తీరు మరీ దారుణంగా తయారు అయింది. ఎలాంటి ప్రోటోకాల్ లేని నాయకులను స్టేజ్ పై కూర్చోపెట్టి మరీ వారికి వారే పరువు తీసుకున్నారనే ఆరోపణలు వినవస్తున్నాయి. ఈకార్యక్రమంలో ఎంపీడీఓ అబ్దుల్ హై, ఎంపీవో శ్రీనివాస్, ఏపీఎం త్రయంబకేశ్వర్, నెన్నెల మండల సమాఖ్య అధ్యక్షురాలు అమృత, నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్, గొల్లపల్లి మాజీ ఎంపీటీసీ బొమ్మెన హరీష్ గౌడ్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కంపెల రాజశేఖర్, నాయకులు సుంకరి శ్రీనివాస్, గట్టు బానేష్, తోట శ్రీనివాస్, చెన్నోజు శంకరయ్య, గడ్డం చంద్రమౌళి, పల్లె చంద్రయ్య, గురునాదం మల్లగౌడ్, తిరుపతి రెడ్డి, సీసీలు పంజాల ప్రకాష్ గౌడ్, బొమ్మెన సత్యనారాయణ గౌడ్, దుర్గం గంగరాజు, జంపాల వసంత్, ఐకేపీ సిబ్బంది, స్వయం సహాయక సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## నిర్మల్ లో ఘనంగా సత్య సాయి శతజయంతి వేడుకలు



నిర్మల్ రూరల్,నవంబర్23(జనం సాక్షి) : నిర్మల్ పట్టణంలోని పెన్షనర్ల సంఘ భవనంలో పుట్టపర్తి సత్య సాయిబాబా శతజయంతి వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు.సత్య సాయి సేవ ట్రస్ట్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొని సత్యసాయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్య సాయి బాబా చేసిన సేవలను కొనియాడారు.అలాగే ట్రస్ట్ ఆధ్వర్యంలో చేపడుతున్న సామాజిక సేవా కార్యక్రమాలను అభినందించారు. అనంతరం పట్టణంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.ఈ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలతో పాటు ప్రశంస పత్రాలను అందజేశారు.ఈ జయంతి ఉత్సవాలకు హాజరైన వారికి సాయి దీక్ష సేవాసమితి అధ్యక్షులు లక్కడి జగన్మోహన్ రెడ్డి అన్న ప్రసాద వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో పెన్షనర్ల సంఘం జిల్లా అధ్యక్షులు ఎం.సి లింగన్న,సత్యసాయి సేవా ట్రస్ట్ జిల్లా అధ్యక్షులు భీమ్సేన్,ట్రస్టు సభ్యులు విద్యార్థులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులుగా పిన్నింటి రఘునాథ్ రెడ్డి



రామకృష్ణాపూర్, నవంబర్ 23(జనంసాక్షి) : కాంగ్రెస్ పార్టీ మంచిర్యాల జిల్లా అధ్యక్షులుగా రామకృష్ణాపూర్ పట్టణానికి చెందిన పిన్నింటి రఘునాథ్ రెడ్డిని అధిష్టానం నియమించింది. జిల్లా అధ్యక్ష పీఠం కోసం ఎంతో మంది నాయకులు ప్రయత్నం చేసిన యేళ్ళుగా పార్టీకి విధేయతగా ఉన్న రఘునాథ్ రెడ్డి వైపు అధిష్టానం మొగ్గు చూపడంతో పట్టణ కాంగ్రెస్ నాయకులు సంబరాలు చేసుకున్నారు. స్థానిక రాజీవ్ చౌక్ లో బాణా సంచా పేల్చి స్వీట్లు తినిపించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రఘునాథ్ రెడ్డి నాయకత్వంలో పార్టీ మరింత బలోపేతం కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ఎన్నో కీలకమైన పదవులు చేపట్టి పదవికి న్యాయం చేశారని జిల్లాలో పార్టీ మరింత బలోపేతం చేయడంలో రఘునాథ్ రెడ్డి వెంట నడుస్తామన్నారు. జిల్లా అధ్యక్షులుగా నియమితులు అయిన ఆయనకు ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, నీలం శ్రీనివాస్ గౌడ్, పలిగిరి కనకరాజు, పనాస రాజు, పోలం సత్యం, వేణు, కట్ల రమేష్, మహిళా నాయకురాలు రాజేశ్వరి, పుష్ప, సృజన, పాల్గొన్నారు.

## తాగూర్ స్టేడియంలో సింగరేణి క్రీడాకారుల స్నేహ పూర్వక క్రికెట్ పోటీలు

**ఉత్సాహంగా పాల్గొన్న కార్మికులు**



రామకృష్ణాపూర్, నవంబర్ 23 (జనంసాక్షి): మంద మర్రి ఏరియా ఆర్కేపీ సింగరేణి ఠాగూర్ స్టేడియంలో సింగరేణి సీనియర్ క్రీడాకారుల మధ్య క్రికెట్ పోటీలను మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రఘునాథ్ రెడ్డి, నిర్వాహకులు మాట్లాడుతూ సీనియర్ క్రీడాకారుడు కబీర్ ఉద్యోగ విరమణ సందర్భంగా ఈ పోటీలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కోల్ ఇండియా స్థాయిలో క్రికెట్ లో రాణించిన కబీర్ ఉద్యోగ విరమణ అనంతరం శేష జీవితాన్ని సుఖ సంతోషాలతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం జిల్లా అధ్యక్షులు రఘునాథ్ రెడ్డిని క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు పల్లె రాజు, జిల్లా అధికార ప్రతినిధి వొడ్నాల శ్రీనివాస్, నాయకులు గాండ్ల సమ్మయ్య, శ్రీనివాస్ గౌడ్, మెట్ట సుధాకర్, వెంకటస్వామి, రవీందర్, కట్ల రమేష్, క్రీడాకారులు, పిఇటి లు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వ పాలన...

● బాధితునికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు అందజేసిన కాంగ్రెస్ నాయకులు...



కడెం: నవంబర్ 23(జనం సాక్షి) : నిర్మల్ జిల్లా కడెం మండలం మాసాపేట గ్రామంలోని గ్రామస్తుడైన నేరెళ్ల రాజమల్లు కి గత కొద్ది రోజుల క్రితం పెరాలసిస్ సోకి అనారోగ్యంతో బాధపడుతూ హాస్పిటల్లో చికిత్స పొంది ఈమధ్య కాలంలో ఇంటికి వచ్చాడు. చాలా నిరుపేద కుటుంబం కావడంతో ఆయనకు ప్రభుత్వానికి సహాయం కోసం నివేదిక కోరగా, ప్రభుత్వం నుండి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు రావడంతో ఆదివారం రోజున కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు దుర్గం రాజేష్ గ్రామస్తుల ఆధ్వర్యంలో60,000 అక్షరాల అరవై వేల రూపాయల చెక్కును అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు సహా పలువురు మాట్లాడుతూ... ప్రభుత్వం తమకు అండగా ఉండి తమను ఆదుకున్నందుకు చాలా సంతోషంగా ఉందని, ప్రభుత్వానికి నియోజకవర్గం ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ గారికి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఆనందం వ్యక్తం చేశారు. అలాగే ఈ సహాయనిధి చెక్కు రావడానికి పల విధాలుగా కృషికి కారణమైన పార్టీ సీనియర్ నాయకుడు దుర్గం రాజేష్ ను కుటుంబ సభ్యులు గ్రామస్తులు అభినందిస్తూ ఇలాగే గ్రామానికి ప్రజలకి ముందు ముందు రాబోయే తరుణంలో మరింత అత్యున్నత సేవలు అందించాలనీ అభినందిస్తూ కృతజ్ఞులు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దుర్గం రాజేష్ తో పాటు ఎస్కే హైమద్, ప్రసాద్ తొట్ల ఓజన్న, లచ్చన్న, గంగన్న, కృష్ణ, రవి, శేఖర్ పటేల్, మహేష్, నరసయ్య కమల, కట్ల ప్రమీల, తదితరులు గ్రామస్తులు ఉన్నారు.

# సీపీఎస్ సభ్యత్వ నమోదు ప్రారంభం

**సభ్యత్వానికి 3 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం**

**సభ్యత్వంతో సీపీఎస్ ఉద్యోగుల బలాన్ని చాటాలి : జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్**



**ఖమ్మం (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర సీపీఎస్ ఉద్యోగుల సంఘం (టీఎస్ సీపీఎస్ ఈయూ), ఖమ్మం జిల్లా శాఖ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ సీపీఎస్ ఉద్యోగుల సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. శశిధర్ నాయకత్వంలో సీపీఎస్ నాయకుల బృందం శనివారం జిల్లా కేంద్రంలోని అటవీ శాఖ ప్రధాన కార్యాలయా నికి వెళ్లి డీఎఫ్ఓ సిద్దార్థ్ విక్రమ్ సింగ్‌ను మర్యాదపూర్వకంగా కలిసారు. సిద్దార్థ్ విక్రమ్ సింగ్ ఓపిఎస్ అమలుచేస్తున్న రాష్ట్రాలు.. అమలు తీరు గురించి వారిని అడిగి తెలుసుకున్నారు. జిల్లా అధ్యక్షుడు చంద్రకంటి శశిధర్ మాట్లాడుతూ.. దశాబ్ద కాలంగా సీపీఎస్ రద్దుకై రాష్ట్ర, జాతీయ స్థాయిలో పోరాటం చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్క సీపీఎస్ ఉద్యోగి సభ్యత్వం స్వీకరించి సీపీఎస్ ఉద్యోగుల బలాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు తెలియజేయాలన్నారు. దుర దృష్టవశాత్తు చనిపోయిన సీపీఎస్ ఉద్యోగుల కుటుంబానికి ఎంతో కొంత భరోసా కల్పించాలనే ఉద్దేశంతో టీఎస్ సీపీఎస్ ఈయూ రాష్ట్ర శాఖ సీపీఎస్ సభ్యత్వానికి మూడు లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని నిర్ణయించిందన్నారు. సీపీఎస్ సభ్యత్వం ఇచ్చిన వారికి ఫిబ్రవరి 1,2026 నుండి సంవత్సరకాలం పాటు ఇన్సూరెన్స్ వర్తిస్తుందని అన్నారు. అనంతరం సిద్దార్థ్ విక్రమ్ సింగ్ సీపీఎస్ సభ్యత్వం స్వీకరించి సీపీఎస్ ఉద్యోగుల న్యాయపోరాటానికి మద్దతు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి గుగులోత్ మోహన్, జిల్లా అసోసియేట్ ప్రెసిడెంట్ ఐ.భాను సీపీఎస్ ఉద్యోగులు రవికుమార్, కవిత, భావన, షరీఫ్, రాజశేఖర్, మనీషా, అర్షియా, ఇందిరా, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరుకాపులు మహోన్నత శక్తిగా ఎదగాలి

**అన్ని రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి**

**మున్నూరుకాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ**





**ఖమ్మం( జనం సాక్షి) :** మున్నూరు కాపులు మహోన్నత శక్తిగా ఎదిగి అన్ని రంగాల్లో అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మున్నూరుకాపు సంక్షేమ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ పిలుపునిచ్చారు. నగరంలోని ప్రకాష్ నగర్ ప్రాంతంలోగల కాళ్ళ రామారావు మామిడి తోటలో మున్నూరు కాపుల వన సమారాధన కార్యక్రమం ఆదివారం ఆనందోత్సాహాలతో జరిగింది ఈ కార్యక్రమానికి కృష్ణ అతిథి గా హాజరై మాట్లాడారు రాజకీయంగా సామాజికంగా మున్నూరు కాపులు సమాజంలో ఆకాశమే హద్దుగా ఎదగాలని సూచించారు ప్రతి అవకాశాన్ని చురుకుగా సద్వినియోగం చేసుకొని ఉన్నత స్థితికి చేరాలన్నారు సమాజంలో ఆర్థికంగా వెనకబడిన మున్నూరు కాపులను ఆర్థికంగా ఎదిగిన మున్నూరు కాపులు సహృదయంతో సహకరించి వారిని వివిధ రంగాల్లో ఎదిగేలా ప్రోత్సహించాలన్నారు విద్యార్థులు ,యువతల నైపుణ్యాలు పెంచే విధంగా సహకరించాలని కోరారు.

**ఘనంగా మన సమారాధన :** మున్నూరు కాపుల వన సమారాధన ఘనంగా జరిగింది తొలుత వేదికపై స్వాగతం నృత్యాలతో ఆహ్వానం పలకగా కళాకారులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు హొరెత్తించాయి అత్యధిక సంఖ్యలో మామిడి తోటకు తరలి రావడంతో వనభోజన సందడి కోలా ఫలంగా సాగింది బిజీ బిజీగా లేకుండా ఉన్న మున్నూరు కాపులు ఆటవిడుపుల ఆదివార నిర్వహించిన వనభోజన కార్యక్రమం అందరిలో ఉత్సాహాన్ని నింపింది కులాసాల కబుర్లు చెబుతూ బంధుమిత్రులను ఆప్యాయంగా పలకరించుకుంటూ నిర్వహించిన వనసమారాధన మధుర అనుభూతులను కలిగించింది మహిళలకు పిల్లలకు నిర్వహించిన ఫన్నీ గేమ్స్ ఉల్లాసాన్ని నింపాయి అనంతరం ఇటీవల ఛాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో గెలుపొందిన మున్నూరు కాపు బిడ్డలను,వివిధ డివిజన్ ల అధ్యక్ష కార్యదర్శులు గా ఎన్నికైన కులబందువులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు కొత్త సీతారాములు కనకం జనార్ధన్ మూలగుండ్ల శ్రీహరిమెంతుల శ్రీశైలం మలిశెట్టి వెంకటేశ్వర్లు 33 వ డివిజన్ కార్పొరేటర్ తోట ఉమారాణి యర్రా అప్పారావు పెళ్ళూరి విజయ్ కుమార్ నూనె శశిధర్ మాటేటి కిరణ్ మాటే టి రాకేష్ పాల్గొన్నారు.

# కల్లు గీత కార్మికులు సర్వాయి పాపన్న గౌడ్ స్ఫూర్తితో పోరాటాలకు సిద్ధం కావాలి

**ఏజెన్సీ పేరుతో రద్దు చేసిన సోసైటీలను తక్షణమే పునరుద్ధరణ చేయాలి**



**ములుగు ప్రతినిధి, నవంబర్ 23(జనంసాక్షి) :** ఈనెల 28 న చలో సూర్యాపేట రణభేరి బహిరంగ సభ ను జయప్రదం చేయండి. కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్, కార్యదర్శి వత్స వాయి సారయ్య గౌడ్ బహిరంగ సభ పోస్టర్ ను ఆవిష్కరణ చేసిన కల్లు గీత కార్మికులు. గోవిందరావుపేట ఏజెన్సీ పేరుతో గత 25 సంవత్సరాలనుండి రద్దు చేయబడిన కల్లు గీత సోసైటీ లను తక్షణమే పునరుద్దరణ చేసి కల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్, మండల అధ్యక్షులు రుద్రబోయిన మల్లేష్ గౌడ్, కార్యదర్శి వచ్చావాయి సారయ్య గౌడ్ ప్రభుత్వాన్ని కోరారు. ఆదివారం గోవిందరావు పేట తాటి వనం లో సోసైటీ అధ్యక్షులు కాసగాని స్వామి గౌడ్ అధ్యక్షతన గీతన్న రణభేరి పోస్టర్ల ను ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథిగా హాజరైన బుర్ర శ్రీనివాస్ గౌడ్, మల్లేష్ గౌడ్, వత్సవాయి సారయ్య గౌడ్ లు మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు అవుతున్నాకల్లు గీత కార్మికుల సంక్షేమం కోసం ఎటువంటి చర్యలు తీసుకోలేదని అన్నారు. కల్లు గీత కార్మికుల కు ఎన్నికలముందు ఇచ్చిన హామీలు అమలు చేయాలనీ డిమాండ్ చేస్తూ ఈనెల 28 న కల్లు గీత రణభేరి పేరుతో సూర్యాపేట లో కేజీకేస్ రాష్ట్ర 4 వ బహిరంగ జరుగుతుందని దీనికి గోవిందరావు పేట మండలం నుండి ఇంటికో గౌడ్ ఊరికో వాహనం తో కదిలి రావాలని వారు గీత కార్మికుల కు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమం లో సంఘం సీనియర్ నాయకులు కాసగాని బిక్షం గౌడ్, మండల ఉపాధ్యక్షుడు మేరుగు సుధాకర్ గౌడ్, కొండ వీరేషం గౌడ్, బండపెల్లి సాంబయ్య గౌడ్, వేముల కృష్ణ గౌడ్, బుస్సాపూర్ సోసైటీ అధ్యక్షులు రాజుగౌడ్, బొమ్మగాని జగదీశ్వర్ గౌడ్, జక్కు వేణుగోపాల్ గౌడ్, చిదురాల దుర్గ ప్రసాద్ గౌడ్, చంద్రయ్య గౌడ్, గుండేటి రాజుగౌడ్, సారిబాబు గౌడ్, మిట్ట ఉప్పలయ్య గౌడ్ తో పాటు 30 మంది గీత కార్మికులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా జమీయత్ ఉలేమా ఏ హింద్ ఎన్నికల ప్రక్రియ

**నూతన అధ్యక్షుడిగా సయ్యద్ షా హై సా నుద్దీన్ ఎన్నిక ఏకగ్రీవం**



**ఖమ్మం, (జనంసాక్షి) : నవంబర్ 23 :** రాష్ట్ర రాజధాని హైదరాబాద్ మహానగరంలో దారుల్ ఉలూమ్ ( శివరాంపల్లి ) శనివారం రాత్రి జరిగిన జమియత్ ఉలేమా ఏ హింద్ ( జే యు హెచ్ ) రాష్ట్ర అధ్యక్ష పదవి ఎన్నికల ప్రక్రియ ప్రశాంతంగా జరిగింది. ఈ సందర్భంగా మౌలానా సయ్యద్ షా హై సానుద్దీన్ సాహెబ్ ఖా స్మి జేయు హెచ్ రాష్ట్ర అధ్యక్షులుగా నూతనంగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. తెలంగాణ రాష్ట్రం నుండి అన్ని జిల్లాల నుండి 550 మంది జే యు హెచ్ ఓటర్లు ఈ ప్రక్రియలో పాల్గొనగా మౌలానా మహమ్మద్ అబ్దుల్ ఖవి , మౌలానా సయ్యద్ షా హై సానుద్దీన్ పేరును రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రతిపాదించగా సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు. అధ్యక్షుడు తో పాటు మరో నలుగురు ఉపాధ్యక్షులను కూడా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జే యు హెచ్ జాతీయ కార్యవర్గ సభ్యుడుగా ఉన్న మౌలానా మొహమ్మద్ అబ్దుల్ ఖవి, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడుగా ఉన్న మౌలానా ముసద్దీన్ సాహెబ్ ఖా స్మి , జే యు హెచ్ ఖమ్మం జిల్లా అధ్యక్షుడిగా ఉన్న మౌలానా మొహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి , మౌలానా అబ్దుల్ సత్తార్ సాహెబ్ ఖా స్మి లు ఉపాధ్యక్షులుగా ఎన్నికయ్యారు. కోశాధికారిగా మౌలానా మిస్బా ఉద్దీన్ ఎన్నికయ్యారు. జేయు హెచ్ జాతీయ అధ్యక్షుడు సయ్యద్ మహమూద్ మదని సూచనల మేరకు ఈ ఎన్నికల ప్రక్రియ పరిశీలకులుగా ఢిల్లీ నుండి హజరత్ మౌలానా ముక్తి సల్మాన్ సాహెబ్ మన్సూర్ పూరి , బెంగళూరు నుండి మౌలానా ఉమర్ సాహెబ్ ఖా స్మి లు వ్యవహ రించగా జే యు హెచ్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ హాఫిజ్ పీర్ ఖలీక్ అహ్మద్ సాబిర్ సాహెబ్ పర్యవేక్షించారు. ఖమ్మం జిల్లా నుండి మౌలానా మహమ్మద్ సయీద్ అహమద్ ఖాస్మి రాష్ట్ర ఉపాధ్యక్షుడుగా ఎన్నికవ్వడపై ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి పలువురు హర్షం ప్రకటించారు. అభినందనలు తెలిపారు.

# ఎంజెపి పెద్దాపూర్ పాఠశాలలో ఎన్‌సీసీ దినోత్సవం



**ఆత్మకూరు, నవంబర్ 22 (జనం సాక్షి):** శనివారం మహాత్మా జ్యోతిబా పూలే పెద్దాపూర్ బాలికల పాఠశాలలో ఎన్ సి సి డే ను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఎన్ సి సి బాలికల చేత పరేడ్, డ్రిల్ నిర్వహించారు. విద్యార్థులందరి చేత ఎన్ సి సి ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం ఎన్ సి సి విద్యార్థులు దేశభక్తి గీతాలు నృత్యాలతో అలరించారు. అనంతరం ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ ప్రతీ ఒక్కరూ దేశభక్తి కల్గి ఉండాలని, పెద్దలను , స్త్రీలను గౌరవించాలని, చట్టాలను గౌరవించాలని సూచించారు.

# సంచారజాతులు, నిరాశ్రయులకు అన్నదానం



**హైదరాబాద్ (జనంసాక్షి) :** హైదరాబాద్ మహానగరంలో, స్కై ఫౌండేషన్ ఆధ్వర్యంలో 289వ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడింది. ఫౌండేషన్ ప్రతినిధులు వాహనంలో సంచరిస్తూ, నగరంలోని పలు ప్రాంతాల్లో ఫుట్‌పాత్‌లపై ఆకలితో ఉన్న అనాథలు, నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలను గుర్తించి, వారికి ఆహారం పంపిణీ చేశారు. ఈ అన్నదాన కార్యక్రమంలో ప్రెసిడెంట్ డాక్టర్ వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ పావని.ఓ, పాల్గొన్నారు.



## ప్రజా ప్రభుత్వంలో మహిళలకు పెద్ద పీట



**జనగామ ప్రతినిధి, నవంబర్ 23(జనంసాక్షి):** జనగామ మండలం శామీర్ పేట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా జనగామ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ పాల్గొని మహిళలు ఆర్థిక అభివృద్ధి మరియు తెలంగాణ సంప్రదాయం అక్కచెల్లెళ్లకు సోదరులు చీరలు పెట్టే ఒక సంప్రదాయం ఉందని ఆ సాంప్రదాయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని అన్నారు. అదేవిధంగా రాష్ట్రం లో మహిళలకు పెద్ద పీట వేస్తూ అనేక రకాలుగా అభివృద్ధి పనులు చేస్తూ ప్రభుత్వం ముందుకు వెళుతుందని అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చాడగొండ కృష్ణ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ఎర్రవెల్లి ఆనందం ,తాండ్ర రాములు, కంసాని భాస్కర్ రెడ్డి, బెల్నే సుధాకర్,బత్తుల లక్ష్మీనారాయణ, జిట్టే బాలకుమార్, పత్తి నరేందర్, పాషా,మహిళా కాంగ్రెస్ నేతలు తాండ్ర కౌసల్య, అబ్జల్ బీ, వహీదా,మహిళా సంఘాల నేతలు రేణుక,లక్ష్మీ,స్వరూప, అండాలు ,,గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## లయన్స్ క్లబ్ వారిచే విద్యార్థులకు బ్యాడ్జెస్, బెల్టులు టైల పంపిణీ



**ఆత్మకూరు, నవంబర్ 22 (జనం సాక్షి):** విద్యార్థులు బాగా కష్టపడి చదువుకొని పైకి రావాలని, తద్వారా విద్య ద్వారానే సమాజంలో గౌరవం లభిస్తుందని లయన్స్ క్లబ్ ఆత్మకూరు శాఖ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ అన్నారు. శనివారం ఎంపీపీఎస్ ఆత్మకూరు (గొల్లవాడ) పాఠశాలలో విద్యార్థులకు లయన్స్ క్లబ్ వారిచే బెల్టులు, బ్యాడ్జెస్, టైలు, క్లాత్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండెం రాజు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథులుగా లయన్స్ క్లబ్ ఆత్మకూరు అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్ ,ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల పాల్గొన్నారు .ఈ సందర్భంగా ఏరుకొండ రవీందర్ గౌడ్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులకు , చదివించలేని నిరుపేదలకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అనేక ప్రోత్సాహకాలు ఇస్తున్నామని అన్నారు. విద్యార్థులు చదువు మధ్యలో మానివేయకుండా ఉన్నత చదువులు చదవాలని పేదరికం అడ్డు కాకూడదని అన్నారు. మరో ముఖ్య అతిథి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నిర్మల మాట్లాడుతూ పాఠశాల విద్యార్థులకు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచితంగా బెల్టులు, టైలు ,బ్యాడ్జెస్ పంపిణీ చేయడం అభినందనీయమని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో అనేక వసతులు ఉన్నాయని శిక్షణ పొందిన నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు పని చేస్తున్నారని, విద్యార్థులంతా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుకోవాలని పిలుపునిచ్చారు .ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ చాప్టర్ ప్రెసిడెంట్ మాజీ జెడ్పిటిసి సత్యనారాయణ మా స్వచ్ఛంద సంస్థ కార్యదర్శి నాగబండి శివప్రసాద్ ,లయన్స్ క్లబ్ ఉపాధ్యక్షులు దేవేందర్ రెడ్డి సీనియర్ పాత్రికేయులు రాజేష్ కుమార్ పాఠశాల ఉపాధ్యాయులు నరసింహ స్వామి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## షార్ట్ సర్క్యూట్ వల్ల బల్ల భాగ్యలక్ష్మి ఇల్లు పూర్తిగా దగ్ధం

**ములుగు/వెంకటాపూర్, నవంబర్23(జనం సాక్షి):** వెంకటాపూర్ మండలం నల్లగుంట గ్రామంలోనీ హేమనాయక్ పల్లె లో షార్ట్ సర్క్యూట్ వల్ల బల్ల భాగ్యలక్ష్మి సాంబయ్య వాళ్ళ ఇల్లు పూర్తిగా దగ్ధం అయింది.ఆదివారం మనుమడి పెళ్లి కి వెళ్ళిన వారికి ఈ



విషాదం తెలిసి ఇంటికి వచ్చారు.ఇంట్లో షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు చెలరేగి ఇల్లు మొత్తం దగ్ధం కావడం జరిగింది.ఇంట్లో ఉన్న నగదు 2,70,000 రూ.లు మరియు మనుమడు పెళ్లి కోసం దాసిన 5 తులల బంగారం దగ్ధం అయినది అని తెలిపారు.కూలి పని చేసుకొని జీవనం సాగిస్తున్న దంపతులకు ప్రభుత్వం అండగా ఉండి వారికి ఆదుకోవాలని హేమనాయక పల్లె ప్రజలు కోరుతున్నారు.

## కాటారం సబ్ డివిజన్ డిఈఈగా నాగరాజు



**కాటారం, నవంబర్ 23 (జనంసాక్షి) :** జయశంకర్ భూపాల జిల్లా కాటారం సబ్మిట్ అధికారిగా నూతన డి ఈ ఈ గా నాగరాజు ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. కాటారం, భూపాలపల్లి ఇన్చార్జి ఏడిగా విధులు నిర్వహిస్తున్న నాగరాజు డి ఈ గా ప్రమోషన్ పొందారు. కాటారం మండల కేంద్రంలోని ట్రాన్స్కో కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో నాగరాజు డిఈఈ గా పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ కార్యక్రమానికి భూపాలపల్లి జిల్లా ఎస్ ఇ మంచూర్ నాయక్ ముఖ్యఅతిథిగా పాల్గొని నాగరాజుకు ప్రమోషన్ సంబంధించిన సర్టిఫికెట్ను అందజేశారు. ఈ సందర్భంగా విద్యుత్ సిబ్బంది, విద్యుత్ కాంట్రాక్టర్లు, కార్యాలయ సిబ్బంది నూతన డిఈఈ గా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ వినియోగదారులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని, ఏదైనా సమస్య వస్తే వెంటనే పరిష్కరించాలని సిబ్బందికి ఆదేశించారు. ఈ కార్యక్రమంలో కాటారం సబ్ డివిజన్ ఇంజనీర్ చందర్ రెడ్డి, మహాముత్తారం ఏ ఈ ప్రశాంత్, కొయ్యూరు శేఖర్, మహాదేవపూర్ ఏఈ శ్రీకాంత్, పలిమల మంగీలాల్, కాటారం లైన్ ఇన్స్పెక్టర్ కిరణ్ కాంత్, లైన్మెన్ తిరుపతి రెడ్డి, లైన్మెన్లు జూనియర్ లైన్మెన్లు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి మండలంలో సర్పంచ్ రిజర్వేషన్ల ఖరారు

**పాలకుర్తి, నవంబర్ 23 (జనం సాక్షి)** మండలంలోని మొత్తం 38 గ్రామ పంచాయితీలు ఉం డగా, వాటిలో ఎస్టీలు 11, ఎస్సీలు 6, బీసీలు 6, 15 జనరల్ స్థానాలకు కెటాయించారు. దర్దేపల్లి (ఎస్సీ మహిళ), ఈరవెన్ను (ఎస్సీ జనరల్), కొండాపురం (ఎస్సీ జనరల్), తిర్మలగిరి (ఎస్సీ మహిళ), తొర్రూరు (ఎస్సీ జనరల్), వావిలాల (ఎస్సీ మహిళ) నారబోయినగూడెం (ఎస్టీ జనరల్), నర్సింగపురంతండా (ఎస్టీ మహిళ), సిరిసన్నగూడెం (ఎస్టీ జనరల్), బీక్యానాయక్ పెద్దతండా (ఎస్టీ మహిళ), చీమలభాయితండా(ఎస్టీ జనరల్), దుబ్బతండా (టీఎస్.. ఎస్టీ జనరల్), దుబ్బతండా ( ఎస్టీ మహిళ), కిష్టాపురం తండా ( ఎస్టీ జనరల్), మేకలతండా (ఎస్టీ మహిళ), పెద్దతండా (కే) (ఎస్టీ జనరల్), టీఎస్ కే తండా (ఎస్టీ మహిళ), అయ్యంగారిపల్లి (బీసీ జనరల్), బమ్మెర (బీసీ మహిళ), చెన్నూరు (బీసీ జనరల్), మల్లంపల్లి (బీసీ జనరల్), మంచుప్పుల (బీసీ మహిళ), పాలకుర్తి (బీసీ మహిళ), గోపాలపురం (జనరల్), గుడికుంటతండా (జనరల్), గూడూరు (జనరల్ మహిళ), హత్యాతండా (జనరల్), కోతుల బాద్ (జనరల్), లక్ష్మీనారాయణపురం (జనరల్), మైలారం (జనరల్ మహిళ), ముత్తారం (జనరల్ మహిళ), పెద్దతండా (బీ.. జనరల్), రాఘవపురం (జనరల్ మహిళ), శాతాపురం (జనరల్), తీగారం (జనరల్), వల్మిడి (జనరల్ మహిళ), విష్ణుపురం (జనరల్ మహిళ), విస్నూరు (జనరల్) రిజర్వేషన్లు ఖరారు చేశారు.

## మహనీయులు అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే పునరుద్ధరించాలి



**మహదేవపూర్: నవంబర్ 23 (జనంసాక్షి) :** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని వెంటనే పునరుద్ధరించాలని రిటైర్డ్ డిఎస్పి దామెర నరసయ్య అన్నారు. మండల కేంద్రంలో ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఈనెల 18న ఓ ఇసుక లారీ అతివేగంతో వచ్చి ఢీకొనడంతోవిగ్రహం ధ్వంసమైనందున సమాచారం తెలుసుకొని ఆదివారం రోజున రిటైర్డ్ డిఎస్పి దామెర నరసయ్య పరిశీలించి ఆయన మాట్లాడుతూ. లాటి ప్రమాదంతో అంబేద్కర్ విగ్రహం ధ్వంసమైందని విగ్రహం స్థానంలో కొత్త విగ్రహాన్ని వెంటనే పునరుద్ధించాలని రిటైర్డ్ డీఎస్పీ అన్నాడు. ఆయన వెంట బుర్రి శివరాజ్ .మోతేసాంబయ్య ఉన్నారు.

# ధన్వంతికే పగ్గాలు

**జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా మాజీ జడ్పీ చైర్పర్సన్ లకావత్ ధన్వంతికి కలిసొచ్చిన అనుభవం, సామాజిక వర్గం నియామక ఉత్తర్వులు జారీ చేసిన ఏఐసీసీ**



**పాలకుర్తి/ దేవరుప్పుల. నవంబరు 23 (జనంసాక్షి)** జనగామ జిల్లా డీసీసీ పీఠం మాజీ జడ్పీ చైర్ పర్సన్ లకావత్ ధన్వంతిని వరించింది. ఉమ్మ డి వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సర్గా పనిచేసి న ఆమెకు తాజాగా జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా బాధ్యతలను ఏఐసీసీ కట్టబెట్టింది. ఈ మేరకు ఏఐసీసీ నియామక ఉత్త ర్వులను జారీ చేసింది. జనగామ జిల్లా, దేవరుప్పుల మండలానికి లకావత్ ధన్వంతి 1999లో కాంగ్రెస్ పార్టీ ప్రాథమిక సభ్యత్వం పొందారు. ఆ తర్వాత 2006లో కాంగ్రెస్ నుంచి దేవరుప్పుల మండల జడ్పీటీసీగా గెలుపొంది 2006 నుంచి 2011 వరకు ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ పనిచేశారు. అనంతరం 2012 నుంచి 2014 వరకు పీసీసీ అధికార ప్రతినిధిగా బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత 2014 నుంచి 2018 వరకు టీపీసీసీ ప్రధాన కార్యదర్శిగా పనిచేశారు. 2023 నుంచి టీపీసీసీ ఉపాధ్యక్షురాలిగా ఆమె పనిచేస్తున్నారు. దీంతో పాటు ఏఐసీసీ చేపట్టిన జై బాపు.. జై భీమ్ కార్యక్రమానికి జిల్లా కో ఆర్డినేటర్ గా బాధ్యతలు నిర్వర్తించారు. ఇదే క్రమంలో ఇటీవల జరిగిన డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియలో భాగంగా పెద్దపల్లి, ఆదిలాబాద్ జిల్లా కో ఆర్డినేటర్ గా పనిచేశారు.

**కలిసొచ్చిన అనుభవం.. సామాజిక వర్గం**

డీసీసీ అధ్యక్షురాలిగా లకావత్ ధన్వంతికి ఆమె అనుభవం, సామాజిక వర్గం కలిసి వచ్చింది. ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన ధన్వంతి ఉమ్మడి వరంగల్ జిల్లా జడ్పీ చైర్పర్సన్ గా పనిచేశారు. ఈక్రమంలో ఆమె ఉమ్మడి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీలో కీలకంగా వ్యవహరించారు. తెలంగాణ ఏర్పాటు, టీఆర్ ఎస్ పార్టీ అధికారాన్ని చేపట్టడంతో ఆమె కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉన్నారు. ఇటీవల ఏఐసీసీ చేపట్టిన డీసీసీ అధ్యక్షుల నియామక ప్ర క్రియలో భాగంగా ఆమె దరఖాస్తు చేసుకున్నారు. ఉమ్మడి జిల్లా జడ్పీ చైర్పర్సన్ గా పనిచేసిన అనుభవం ఆమెకు డీసీసీ పదవి రావడానికి కీలకంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా డీసీసీ నియామకంలో భాగంగా ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన బలమైన, అనుభవమైన నాయకురాలు కావడంతో ఆమె పట్ల ఏఐసీసీ మొగ్గు చూపిందని పార్టీ శ్రేణులు అభిప్రాయపడుతున్నాయి.

## కాంగ్రెస్ పార్టీ దళితులకు మోసం చేసింది

**బిజెపి దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్**



**ఏటూరునాగారం, నవంబర్ 23(జనంసాక్షి) :** మండల కేంద్రంలో బీజేపీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు వావిలాల జనార్ధన్ మాట్లాడుతూ, ఏటూరునాగారం మండలంలో స్థానిక ఎన్నికల రిజర్వేషన్లు 6 గ్రామ పంచాయతీలో వార్డ్ నెంబర్ ఒక్క ఎస్సీ రిజర్వేషన్ కూడా లేకపోవడం బాధాకరంమని, 1957 ఎన్నికల ఎస్సీ రిజర్వేషన్ గ్రామ పంచాయతీలో ఉండేది. కాంగ్రెస్ పరిపాలనలో దళితులకు 6 గ్రామ పంచాయతీల దళితులకు అన్యాయం చేసింది. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల టైంలో కామారెడ్డి ఎస్సి డిక్లరేషన్ చేసినప్పుడు డిక్లరేషన్ లో ఉన్న రిజర్వేషన్ అమలు చేయలేదు కానీ స్థానిక ఎన్నికల్లో గ్రామపంచాయతీలో ఎస్సి వార్డ్ నెంబర్ రిజర్వేషన్ తీసేయడమనేది కాంగ్రెస్ పార్టీకి ముందు నుండి ఆనవాయితీగా ఉంది, గ్రామపంచాయతీలో ఎస్సీలు జనాభా ప్రాతిపాతికంగా ఎక్కువ శాతం ఉన్నా కూడా రిజర్వేషన్ ఇవ్వకపోవడం అనేది దుర్మార్గమని, దళితులు కాంగ్రెస్ పార్టీకి దూరంగా ఉండాలి. రాబోయే రోజుల్లో బిజెపి పార్టీ దళితులకు పెద్దపీట వేస్తామని ఏటూరునాగారం మండలంలో దళితులందరూ ఒక తాటిపైకి రావాలని అన్నారు. ఎస్సీ లకు రిజర్వేషన్ 2011 ప్రకారంగా తీయడం బీసీలకు 2024 లెక్కల రిజర్వేషన్ తీశారు. కానీ 2024 లెక్కల ప్రకారం ఎస్సీ జనాభా కూడ పెరిగినారు. ఈ గ్రామ పంచాయతీలో కొండాయి, షాపల్లి, చిన్నబోయినపల్లి, శివాపురం, చల్పాక,ముళ్ళకట్ట ఈ గ్రామ పంచాయతీలో దళితులు అందరూ కాంగ్రెస్ పార్టీకి ఏ ఎన్నికలు పెట్టిన కూడా ఒక్క ఓటు వేయద్దు అన్నారు.

## పంచాయితీ ఎన్నికల నిర్వహణకు రిజర్వేషన్‌లు ఖరారు

**ఏటూరునాగారం, నవంబర్ 23(జనంసాక్షి) :** మండలంలోని 12 గ్రామ పంచాయతీల ఎన్నికల నిర్వహణకు అధికారులు ఈ విధంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 1 అల్లం వారి ఘన్పూర్ ఎస్టి మహిళ, 2 చల్పాక ఎస్టి జనరల్, 3 చిన్న బోయినపల్లి ఎస్టీ జనరల్, 4 ఏటూరునాగారం జనరల్ మహిళ, 5 కోయగూడ ఎస్టి మహిళ, 6 ముళ్లకట్ట ఎస్టీ జనరల్, 7 రామన్నగూడెం జనరల్, 8 శంకరాజు పల్లి జనరల్, 9 రొయ్యూరు ఎస్సీ జనరల్, 10 షాపల్లి ఎస్టీ జనరల్, 11 శివా పూర్ ఎస్టీ మహిళ, 12 కొండాయి ఎస్టి మహిళ గా రిజర్వేషన్లు ఖరారు చేశారు. అదేవిధంగా ఏటూరునాగారం మండల కేంద్రంలోని16 వార్డులను ఈ క్రింది విధంగా రిజర్వేషన్లు ఖరారు చేశారు. 1 వ వార్డ్ జనరల్, 2 వ వార్డ్ జనరల్, 3వ వార్డ్ బీసీ జనరల్, 4వ వార్డ్ జనరల్, 5వ వార్డ్ ఎస్సీ జనరల్, 6వ వార్డ్ జనరల్, 7 వ వార్డ్ ఎస్సీ జనరల్, 8వ వార్డ్ జనరల్, 9వ వార్డ్ బీసీ జనరల్,10వ వార్డ్ ఎస్టి జనరల్,11వ వార్డ్ ఎస్సీ మహిళ, 12వ వార్డ్ ఎస్టి మహిళ, 13వ వార్డ్ జనరల్ మహిళ,14వ వార్డ్ ఎస్టీ జనరల్,15వ వార్డ్ జనరల్, 16వ వార్డు జనరల్ గా రిజర్వేషన్లు ఖరారు చేశారు.

## సాయిబాబా దేవాలయంలో ఘనంగా సత్యసాయి 100వ జయంతి ఉత్సవాలు



**ఏటూరునాగారం, నవంబరు 23(జనంసాక్షి) :** శ్రీ శిర్డీ సాయిబాబా దేవాలయంలో ఆదివారం శ్రీ సత్యసాయి వందవ జయంతి వేడుకలు ఆలయ చైర్మన్ పెండ్యాల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఘనంగా జరిపారు. ముందుగా అయ్యప్ప గురు స్వామి వసంత రమేష్, కన్నె స్వాములచే జ్యోతి ప్రజ్వాళన చేసి కేక్ కట్ చేశారు. కాగా అయ్యప్ప స్వాములు చేసిన భజనలు, భక్తి గీతాలతో దేవాలయ ప్రాంగణం భక్తి పారవశ్యంతో నిండుకుంది. అర్చకులు దీపక్ పాండ్యచే స్వామి వారికి అర్చనలు, అభిషేకాలు, ప్రత్యేక పూజలతో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారి తీర్థ ప్రసాదాలు అయ్యప్ప స్వాములకు, భక్తులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప స్వామీ ఆలయ చైర్మన్ బాలసాని గౌరిశంకర్, కమిటీ సభ్యులు కాత యాదగిరి, వెలగందుల మాధవ్ తో పాటు అయ్యప్ప స్వాములు చింత మైనర్ బాబు, జూపాక అర్జున్, మాదరి నర్సింగరావు, చంద కళ్యాణ్, బత్తుల సమ్మయ్య, ముక్కెర బిక్షపతి, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో మాదాసు లక్ష్మీనారాయణకు ఘన సన్మానం




**గణపురం, నవంబర్23 (జనం సాక్షి):** ఎన్టీఆర్ జిల్లా అధికారుల సహాయ సహకారాలతో కోహేన్స్ సౌజన్యంతో ఆంధ్ర రాష్ట్ర సృజనాత్మకత సంస్కృతి సమితి, మల్లెతీగ సాహిత్య సేవా సంస్థ నిర్వహించిన జాతీయ సాంస్కృతిక ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన కవి సమ్మేళనంలో గణపురం మండలం కేంద్రానికి చెందిన మాదాసు లక్ష్మీనారాయణ గౌడ్ ను ఘనంగా సన్మానించారు. నవంబర్ 22 శనివారం విజయవాడ లోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో జరిగిన ఉత్సవ వేదిక పై మాదాసు లక్ష్మీనారాయణ 'కృత్రిమ మేధ'శీర్షికతో కవితా పఠనం చేసి ఆహుతులను ఆకర్షించి అభినందనలు పొందారు.వేదికపై నవ్యాంధ్ర రచయితల సంఘం అధ్యక్షులు కళారత్న బిక్కి కృష్ణ , క్రిష్ణా జిల్లా రచయితల సంఘం ప్రధాన కార్యదర్శి డా.జి.వి.పూర్ణచంద్, విమల సాహితీ వ్యవస్థాపకులు ప్రముఖ కవి జెల్ది విద్యాధరరావు మల్లెతీగ సంపాదకులు కలిమిశ్రీ చేతులమీదుగా ఈ సన్మానాన్ని పొందారు.

# నమ్మాలో నమ్మద్దో తెలుస్తలేదురో..

### పాట ఆవిష్కరించిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు



**చిట్యాల, నవంబర్ 23( జనం సాక్షి):** మండల కేంద్రంలోని వెల్లంపల్లి గ్రామానికి చెందిన పుల్లూరి సమ్మయ్య రచయిత రచించిన పాట నమ్మాలో నమ్మద్దో తెలుస్తలేదురో పాటను ఆదివారం రోజు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గూట్ల తిరుపతి చేతుల మీదుగా విడుదల చేశాడు. అనంతరం గుట్ల తిరుపతి మాట్లాడుతూ నేటి సమాజంలో ప్రేమ పేరుతో ఎన్నో కుటుంబాలు ఆగం అవుతున్నాయని సభ్య సమాజం తలదించుకునేలా ఎన్నో దుర్ఘటనలు , జరుగుతున్నాయని అక్రమ సంబంధాలతో జీవితాలు ఆగం చేసుకుంటున్నారని నిజమైన ప్రేమలకు విలువలు లేక ఆన్లైన్ ప్రేమలతో హత్యలు ఆత్మహత్యలు జరుగుతున్నాయని పేర్కొన్నారు సంసారాలను ఆగం చేసుకోవద్దనీ ఈ సమాజానికి కనువిప్పు కలగాలని చూసిన సంఘటనలు కలంతో పాట రాసి ఒక మంచి మన ముందుకు తీసుకొచ్చారని పుల్లూరి సమ్మయ్య గారు రచించిన పాట పుల్లూరి పాట యూట్యూబ్ ఛానల్ లో ఈ పాటను వీక్షించగలరని మీరందరూ చెప్పడం జరిగింది కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు బుర్ర లక్ష్మణ్, చిట్యాల మండల యూత్ అధ్యక్షులు అల్లకొండ కుమార్, సీనియర్ నాయకులు రత్నాకర్ రెడ్డి, చిట్యాల మండల కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి గడ్డం కొమురయ్య, కిరణ్, జానపద గేయ రచయిత దాసారపు నరేష్, గాయకులు దాసారపు సదానందం, కేతపాక రత్నాకర్ ,కోర్రి అశోకు నార్లపురం రాజీరు, తదితరులు పాల్గొన్నారు

# గ్రామీణ వికాస్ బ్యాంకు నిర్మాణ పనులు ప్రారంభం



**స్టేషన్ ఘన్ పూర్, నవంబర్ 23 ( జనం సాక్షి ) :** మండలంలోని తాటికొండ గ్రామంలో తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంకు ఇంటి నిర్మాణం కోసం ఆదివా రం మాజీ సర్పంచ్ చల్ల ఉమా సుధీర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ చల్లా సుధీర్ రెడ్డి ముగ్గు పోసి పనులును ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తాటికొండ గ్రామంలో ఎన్నో రోజులుగా గ్రామస్తులు కల గా ఉన్న ప్రజల చిరకాల కోరిక అయిన బ్యాంక్ స్థాపన కలనెరవేరిందని అన్నారు.అందులోభాగంగానే గ్రామం లోని తెలంగాణ గ్రామీణ వికాస బ్యాంక్ బ్యాంకు ముహూర్తం కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు పనులు ప్రారంభిం చిన వారికి గ్రామస్తులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామశాఖఅధ్యక్షుడు ఎడమ కట్టమల్లు, రామాలయ చైర్మన్ పండుగ బద్రి, ముదిరాజు సంఘం అధ్యక్షుడు చొక్కం రాములు, మాజీ ఉప సర్పంచ్ మారపాక రాములు, మండల సమాఖ్య అధ్యక్షురాలు బేతి మంజుల, మార్కెట్ డైరెక్టర్ మారపాక వసంత్, మహిళా సంఘం విఓఏ లు అక్కనపల్లి సరిత, ఉమ్మ గోని సుమతి, మారపాక హైమావతి, మహిళా సంఘం అధ్యక్షురాలు అనంతపురం వసంత, ముక్కమల్ల స్వప్న,నాయకులు బుశిరెడ్డి మల్లారెడ్డి, బేతి రామచం ద్రారెడ్డి,బర్మ మల్లేశం,తాటికొండ రమేష్,కీసర రాంరెడ్డి, కీసర రాఘవరెడ్డి, గౌడ సంఘం అధ్యక్షుడు బొంగోని యాదగిరి, ఉమ్మగోని రాజు,సిద్దుల సుదర్శన్, ఘనపు రం వీరాస్వామి , కుసుమ రమేష్ ,నారదాసు కుమార స్వామి,రొయ్యల కనుకయ్య,పానుగంటి భాస్కర్,అక్క నపల్లి సత్యం, ఎండి సాజిద్, షేక్ ఆశం, నలిమెల ఎలియ, మారపాక యాదగిరి, బొంకూరి యాదగిరి, నారబోయిన శ్రీనివాస్, భూక్య శ్రీనివాస్, పొన్నం రఘు, బలిజ రాజు, చింతపండు చంద్రమౌళి, మారపాక శ్రీదర్,దేవరాయల ఎల్లయ్య, దేవరాయల మల్లయ్య, పాలకుర్తి నాగరాజు, బొల్లం నాగరాజు, మేకల అనిల్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలవారీగా సర్పంచ్ ల రిజర్వేషన్ల ఖరారు

**చెన్నారావుపేట, నవంబర్ 23(జనం సాక్షి): మండలంలోని గ్రామాల వారిగా సర్పంచుల స్థానాలకు సంబంధిత అధికారులు ఆదివారం రిజర్వేషన్లను ఖరారు చేశారు.గ్రామాల వారిగా అక్కల్ చెడ- ఎస్టి (మహిళ), జోజిపేట నారాయణ తండా- ఎస్టి(జనరల్), తిమ్మరాయినిపహాడ్- ఎస్టి(జనరల్), 16చింతల తండా-ఎస్టి (జనరల్), అమృతండా- ఎస్టి(జనరల్), చెరువుకొమ్ము తండా-ఎస్టి (జనరల్), ధర్మ తండా- ఎస్టి(జనరల్), గొల్లభామ తండా-ఎస్టి(జనరల్), కాల్ నాయక్ తండా- ఎస్టి(జనరల్), జీడిగడ్డ తండా- ఎస్టి (మహిళ), కందిగడ్డ తండా ఎస్టి (మహిళ), పత్తినాయక్ తండా-ఎస్టి (మహిళ), పుల్లయ్యబోడు తండా-ఎస్టి(మహిళ), శంకరం తండా- ఎస్టి(మహిళ), సూర్యపేట తండా- ఎస్టి(మహిళ), తోపనగడ్డ తండా ఎస్టి (మహిళ), కోనాపురం- ఎస్సీ(జనరల్), అమీనాబాద్- ఎస్సీ (జనరల్), ఉప్పరపల్లి- ఎస్సీ(మహిళ), భోజెర్వు-బిసి(జనరల్), లింగగిరి- బిసి(మహిళ), బాపునగర్-జనరల్, బోడమాణిక్యంతండా-జనరల్ (మహిళ), చెన్నారావుపేట-జనరల్(మహిళ), గొల్లపల్లి-జనరల్(మహిళ) జల్లి-జనరల్, ఖాదర్ పేట-జనరల్(మహిళ), లింగాపురం-జనరల్(మహిళ), పాపయ్యపేట-జనరల్, ఎల్లాయగూడెం-జనరల్ స్థానాలను కేటాయిస్తూ రిజర్వేషన్లను ఖరారు చేస్తూ ప్రకటించారు.**

## చికిత్స పొందుతూ వ్యక్తి మృతి



**చిట్యాల, నవంబర్ 22( జనం సాక్షి):** మండలంలోని చింతకుంట రామయ్య పల్లి గ్రామానికి చెందిన అబ్బెంగుల రవీందర్ (45) చికిత్స పొందుతూ ఈనెల 21 సాయంత్రం మృతి చెందాడు. పోలీసులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం మృతుడు రవీందర్ తనకున్న వ్యవసాయ భూమిలో గత రెండు సంవత్సరాలుగా పంట దిగుబడి రాక రూ 6 లక్షల అప్పు చేశాడు. దీంతోపాటు కుటుంబ ఆర్థిక పరిస్థితి, భార్య అనారోగ్య సమస్యలతో మనస్థాపానికి గురై ఈనెల 7 సాయంత్రం 6 గంటలకు ఇంట్లో గుర్తు తెలియని పురుగుల మందు తాగాడు. గమనించిన కుటుంబ సభ్యులు వెంటనే దగ్గరలో ఉన్న సామాజిక హాస్పిటల్కు తరలించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ఈ క్రమంలో చికిత్స అందిస్తుండగా పరిస్థితి విషమించడంతో మృతి చెందాడని మృతురాలి కుమార్తె అబ్బెంగుల శ్రీలత ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై 2 హేమలత పేర్కొన్నారు. మృతునికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు కలరు.

## రాజ్యాంగ సదస్సును విజయవంతం చేయండి : మండల జేఏసి చైర్మన్ డేగల సారయ్య

భీమదేవరపల్లి నవంబర్ 23 (జనం సాక్షి): హుస్నాబాద్ నియోజకవర్గ జేఏసీ ఆధ్వర్యంలో నేడు సోమవారం భీమదేవరపల్లి మండలం ముల్కనూర్‌లోని వెంకట సాయి గార్డెన్స్‌లో ఉదయం నుంచి మధ్యాహ్నం 1:00 గంటల వరకు భారత రాజ్యాంగం విశిష్టత ప్రాథమిక హక్కులు విధులు రాజ్యాంగ సవాళ్లు అనే అంశాలపై సదస్సు నిర్వహించనున్నట్లు మండల జేఏసీ చైర్మన్ డేగల సారయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదస్సులో వక్తలుగా డా.సుదర్శన్ లా కళాశాల ప్రిన్సిపాల్ కేయూ టీవివి రాష్ట్ర అధ్యక్షులు అంబటి నాగం తదితరులు పాల్గొని ప్రసంగించనున్నారని చెప్పారు.ముఖ్యంగా ఇంటర్మీడియట్ విద్యార్థులకు రాజ్యాంగంపై లోతైన అవగాహన కల్పించడంలో ఈ సదస్సు మొక్కవోని ఉపయోగం చేకూర్చనుందని ఆయన పేర్కొన్నారు. ప్రజాస్వామిక వాదులు, దళిత బహుజన సంఘాల నాయకులు, వివిధ ప్రజా సంఘాల ప్రతినిధులు,రాజకీయ పక్షాల నాయకులు, ఉపాధ్యాయఉద్యోగ సంఘాలు, మహిళా సంఘాలు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొని సదస్సును విజయవంతం చేయాలని డేగల సారయ్య కోరారు.

## మత్స్య కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి



**పాలకుర్తి, సెప్టెంబర్ 23 (జనంసాక్షి)** కరీంనగర్ పట్టణ కేంద్రంలో ఈనెల 25, 26వ తేదీలలో జరిగే తెలంగాణ మత్స్య కార్మిక సంఘం 4వ రాష్ట్ర మహా సభలు జయప్రదం చేయాలని మత్స్యకారుల సంఘం జనగామ జిల్లా అధ్యక్షుడు తరాల చంద్రబాబు పిలుపునిచ్చారు. ఆదివారం మండల కేంద్రంలో మత్స్యకారుల రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్ ను ముదిరాజ్ సంఘం సొసైటీ నాయకులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ మత్స్యకారుల హక్కుల సాధన కోసం నిర్వహించ తలపెట్టిన రాష్ట్ర మహాసభలకు జిల్లా వ్యాప్తంగా ముదిరాజులు అత్యధిక సంఖ్యలో తరలివచ్చి సభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ నాయకులు సోమన్న, సోమల్లు, దాసరి మధు, అశోక్, శ్రీను, నిరంజన్, యాకయ్య నరేందర్, ప్రశాంత్,సమ్మయ్య, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# హేమాచలుడి క్షేత్రంలో కిక్కిరిసిన భక్తజనం...

**స్వామివారి సన్నిధిలో కొలువు దీరిన భక్తులు**

**భక్తులతో కోలాహలంగా మారిన హేమాచల క్షేత్రం**

**మంగపేట, నవంబర్ 23 (జనంసాక్షి) :** మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల కొండలపై స్వయంభుగా వెలసిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి సమేత లక్ష్మీనరసింహస్వామి సన్నిధికి భక్తులు ఆదివారం అధిక సంఖ్యలో తరలిరావడంతో ఆలయ ప్రాంగణం అంతా భక్తులతో కోలాహలంగా మారింది. స్వామివారిని దర్శించుకోవడం కొరకు భక్తులు సుదూర ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామివారికి మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి దర్శనార్థమై



వివిధ జిల్లాల నుంచి భక్తులు భారీ సంఖ్యలో వచ్చారు. భక్తులు ముందుగా చింతామణి జలధారల వద్ద పుణ్య స్నానాలు ఆచరించి జలాంజనేయస్వామిని, పంచముఖాంజనేయ స్వామిని, రమ సత్యనారాయణ స్వామిని దర్శించుకున్నారు. అనంతరం కొండపై స్వయంభుగా వెలసి విరాజిల్లుతున్న శ్రీ లక్ష్మీనరసింహస్వామిని పక్కనే కొలువుదీరిన ఆదిలక్ష్మి, చెంచులక్ష్మి అమ్మవార్లను దర్శించుకొని మొక్కులు చెల్లించుకున్నారు. స్వామివారి మూలవిరాటకు ప్రదానార్చకుడు ముక్కామల రాజశేఖరశర్మ, ఆలయ అర్చకులు కారంపూడి పవన్ కుమారాచార్యులు, ఏడునూతన ఈశ్వరచంద్ రామానుజన్ శర్మ, ముక్కామల వెంకటనారాయణ శర్మ, అనిపెద్ది రాజీవ్ నాగశర్మ లు తిలా తైలాభిషేకాలు చేసి నూతన పట్టు వస్త్రాలు, గజమాలతో సుందరంగా అలంకరించి భక్తులకు దైవ దర్శనం గావించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లను ఈవో రెవెల్లి మహేష్ పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఆలయ సిబ్బంది సీతారాములు, శేషు, అజయ్, గణేష్, నవీన్, నాగార్జున్, మహేష్, లక్ష్మీనారాయణ, పుల్లయ్య లు పాల్గొన్నారు.

# మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం

**మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మసూద్**



**బచ్చన్నపేట నవంబరు 23 (జనం సాక్షి) :** బచ్చన్నపేట మండలం అలింపూర్ గ్రామము లో మాజీ ఎంపీటీసీ మొహమ్మద్ మాసూద్ అద్వర్యం లో రాష్ట్ర ప్రభుత్వామ్ తలపెట్టిన ఇందిరా మహిళా శక్తి స్వయం సహాయక సంఘాల మహిళలకు చీరల పంపిణి చేశారు. ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు జ్యోతి భాస్కర్, గ్రామ శాఖ అధ్యక్షులు పాకాల కరుణాకర్.యాదగిరి. ఏపీఎం రవి.సి ఏ లు సదానందం, నర్సిములు.వి ఓ ఏ లలిత, గ్రామైక్య సంఘం అధ్యక్షులు స్వర్ణలత, భాగ్యమ్మ, స్వాతి ఇంకా గ్రామ మహిళలు పాల్గొన్నారు



# రెడ్డి కుల సంఘ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే...

**కడెం, నవంబర్ 23 (జనం సాక్షి) :** కడెం మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఆదివారం రోజున 80 లక్షల వ్యయంతో నిర్మించిన రెడ్డి కుల సంఘం నూతన భవనం ను ఖానాపూర్ ఎమ్మెల్యే వేడమ బొజ్జు పటేల్ ప్రారంభించారు. గ్రామంలో రెడ్డి కుల సంఘం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నూతన భవనం నిర్మించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ఖానాపూర్ ఏఎంసీ చైర్మన్ పడిగెల భూషణ్ కడం మాజీ జడ్పిటిసి పి శ్రీనివాసరెడ్డి రెడ్డి కుల సంఘం అధ్యక్షులు మల్లా రెడ్డి కోశాధికారి మధుకర్ రెడ్డి కన్నాపూర్ మాజీ సర్పంచ్ ఎల్ నరేందర్ రెడ్డి రెడ్డి కుల సంఘం నాయకులు ముసుకు రాజేందర్ రెడ్డి మహిపాల్ రెడ్డి పి రాజేశ్వర్ రెడ్డి దామోదర్ రెడ్డి రాధ కృష్ణ రెడ్డి రెడ్డిపల్లె భూమారెడ్డి కె రవీందర్ రెడ్డి యమ్. శ్రీనివాసరెడ్డి మల్లారెడ్డి కే భూమారెడ్డి రెడ్డి, భొంగు వెంకన్న,న కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# యువత మాదక దవ్యాలకు దూరంగా ఉండాలి

**తొర్రూరు, నవంబర్ 23 (జనం సాక్షి):** శ్రీకృష్ణ యాదవసేన కంఠాయపాలెం, హెల్పింగ్ హ్యాండ్ డి అడిక్షన్ సెంటర్ హనుమకొండ వారి ఆధ్వర్యంలో మద్యపానం , మాదకద్రవ్య వ్యసనాల వల్ల కలిగే నష్టాల పైన అవగాహన సదస్సు నేడు కంటయపాలెం లో నిర్వహించడం జరిగింది. పి రాము డి అడిక్షన్ తెరపిస్ట్, ప్రభాకర్ రెడ్డి ఏఎస్ఐ తొర్రూర్ సంయుక్తంగా మాట్లాడుతూ గ్రామ ప్రజలకు , యువకులకు మద్యపానం, మాదకద్రవ్యాల వలన కలిగే నష్టాల పైన అవగాహన కల్పించారు.కార్యక్రమంలో నిర్వాహకులు శ్రీకృష్ణ యాదవ్ సేన ఫౌండర్ గౌరవ అధ్యక్షులు ఆమడగానీ ఎర్రన్న యాదవ్, చూపిస్తా యాదవ్ సేన గ్రామ కాసాని మురళి యాదవ్, ప్రధాన కార్యదర్శి దేగ ఉదయ్ కుమార్



యాదవ్, గ్రామ కోశాధికారి యర్రం రాజు యాదవ్, ఆవుల ఉపేందర్ యాదవ్, గ్రామ పెద్దలు గంజిరాల శంకర్ , బోర స్వామి , అమడగాని ఐలయ్య,తాళ్ల వెంకటేశ్వర్లు, మదగాని కుమారస్వామి, ఇటికేల రాంబాబు,వేర్పుల సంపత్, ఎలగందుల సునీత, కాజా, కాసాని దూడాలు, కొండ సాయి మల్లు, కొండ మల్లయ్య, కొండ సంపత్, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీకంఠమహేశ్వర స్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన

**ప్రత్యేక పూజలు నిర్వహించిన నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



**చెన్నారావుపేట, నవంబర్ 23 (జనం సాక్షి):** మండలంలోని కోనాపురం గ్రామంలో గౌడ సంఘం ఆధ్వర్యంలో శ్రీ కంఠమహేశ్వర స్వామి విగ్రహ పునఃప్రతిష్టాపన వేడుకలను ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలను చేపట్టారు.గ్రామంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయం సమీపంలో గౌడకులస్తుల ఆరాధ్య దైవమైన సురమాంబ సమేత కంఠమ హేశ్వర స్వామి, వనం ఎల్లమ్మ, వనం మైసమ్మల విగ్రహ పునఃప్రతిష్టాపన, పూజా కార్యక్రమాలను ఆదివారం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన కాంగ్రెస్ నాయకులతో కలిసి ప్రత్యేక పూజలను నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, గౌడ కులస్తులు, గీత కార్మికులు, మహిళలు, యువకులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ములకనూరులో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ

**మహిళలకు బొట్టు పెట్టి చీరలు అందజేసిన మంత్రి పోన్నం ప్రభాకర్..**

**భీమదేవరపల్లి, నవంబర్ 23 (జనం సాక్షి) :** మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దడమే ప్రస్తుత ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని ములకనూరు రైతు వేదికలో జరిగిన ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.కార్యక్రమంలో ఆయన మహిళలకు స్వయంగా బొట్టు పెట్టి సారే చీరలను అందజేశారు. త్వరలో భీమదేవరపల్లి మండలవ్యాప్తంగా మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి కాన్సర్ స్క్రీనింగ్,కంటి పరీక్షలు నిర్వహించనున్నట్టు పేర్కొన్నారు. అదే విధంగా సెరికల్చర్ కాటన్ మార్కెట్ అభివృద్ధికి ప్రత్యేక చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఇందిరమ్మ ఒక ఉక్కు మహిళ.. ఆమె స్ఫూర్తి ప్రతి




మహిళను ఉన్నత స్థాయికి చేర్చాలని మంత్రి పిలుపునిచ్చారు. మహిళా సంఘాలు ఇంటింటికి వెళ్లి బొట్టు పెట్టి సారే అందించాలనీ సూచించారు. కార్యక్రమంలో కలెక్టర్ స్నేహ శబరిష్, తహసీల్దారు రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఏపీఎం వేణు,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ, వైస్ చైర్మన్ స్రవంతి, కొత్తకొండ దేవస్థానం చైర్మన్ కొమురవెల్లి చంద్రశేఖర్ గుప్తా, మండల అధ్యక్షుడు చిట్టెంపెల్లి ఐలయ్య, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కొలుగూరి రాజు,నాయకులు, కార్యకర్తలు,మహిళా సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ డిసిసి అధ్యక్షుడు అయుబ్‌కు సన్మానం



**వరంగల్ ఈస్ట్, నవంబర్ 23 (జనం సాక్షి) :** రంగసాయిపేట 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. వరంగల్ తూర్పు నుండి కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తగా మొదటి నుండి పార్టీ శ్రమించి కష్టపడి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ఫలితంగా పార్టీ గుర్తించి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ కి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావు కి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేశారూ. ఈ సన్మాన కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్ధన్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ 42 వ డివిజన్ మాజీ డివిజన్ అధ్యక్షులు కర్ర కుమార్, డివిజన్ నాయకులు దామర కొండ కర్ణాకర్, కలకోట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కానుగంటి పద్మావతి, బక్కి కల్పనా, అంబటి రామ, వనం లావణ్య, నేరెళ్ల అరుణ, అడుప లలిత, చిట్ల హేమలత, కందగట్ల మమత, ఉప్పునూతల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హనుమకొండ కలెక్టరేట్‌లో సత్య సాయి బాబా జయంతి..



**హనుమకొండ ప్రతినిధి నవంబర్ 23 (జనం సాక్షి)** :భగవాన్ సత్యసాయిబాబా 100వ జయంతి సందర్భంగా హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో ఆదివారం ఆయన చిత్రపటానికి జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ పూలమాలవేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్య సాయిబాబా చూపిన మార్గంలో ప్రతి ఒక్కరూ పయణించాలని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది, సత్యసాయి ట్రస్టు సభ్యులు తదితరులు పాల్గొన్నారు

# బీసీలకు సర్పంచ్ రిజర్వేషనల్లలో అన్యాయం

**బిజెపి మండల అధ్యక్షుడు మేడిపల్లి పూర్ణచందర్**

**మహా ముత్తారం నవంబర్ 23( జనంసాక్షి) :** రాబోవు స్థానిక సర్పంచ్ ఎన్నికల రిజర్వేషన్లలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహాముత్తారం మండలం లోని బీసీ సమాజానికి అన్యాయం చేసింది అని అన్నారు. ఆదివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో మేడిపల్లి పూర్ణచందర్ మాట్లాడుతూ24 గ్రామ పంచాయతీలు ఉన్న మహా ముత్తారం మండలం లో బీసీల ఓటు శాతం మొత్తం శూన్యం ఉన్నట్లు బీసీ రిజర్వేషను ఒక్క గ్రామ పంచాయతీకి కూడా కేటాయించకుండ బీసీ రిజర్వేషను సున్నాగా ప్రకటించి బీసీ నినాదం తుంగలో తొక్కారు అని వారు అన్నారు. మొన్న బీసీలకు జిందాబాద్ కొట్టి, మా బీజేపీ పార్టీ బీసీ రిజర్వేషను కి వ్యతిరేకం అని మహా ముత్తారం మండల కాంగ్రెస్ నాయకులు అన్నారు కదా, మరి ఇప్పుడు బీసీ లకు (0)రిజర్వేషను ఇచ్చిన మీ ప్రభుత్వం నీ ఏమి చేస్తారు.అని ప్రశ్నించారు. రేపు అదే మండల కేంద్రంలో బీసీల రిజర్వేషన్ల కోసం మండల బీజేపీ పార్టీ పోరాటానికి సిద్ధంగా ఉందని అన్నారు.మరి మండల కాంగ్రెస్ నాయకులు సిద్ధమా అని సవాలు విసిరారు. బీసీల పట్ల నిజమైన చిత్తశుద్ధి ఉంటే వెంటనే మీ ప్రభుత్వం చేత బీసీలకు న్యాయ పరమైన రిజర్వేషను కేటాయించేలా మీ ప్రభుత్వం పై ఒత్తిడి తీసుకోవాలని వారు అన్నారు. ప్రభుత్వం వెంటనే ఈ రిజర్వేషన్ లో మార్పు తీసుకుని మా మహా ముత్తారం మండలం కి బీసీలకు రిజర్వేషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు.